www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 04, అక్టోబర్ 2024 పేజీలు: 04



# తొర్రూరులో కాసం సెలక్షన్స్ షాపింగ్ మాల్ ప్రారంభం

- నాణ్యతకు మన్నికకు మారుపేరు మారుపేరు కాసం సెలక్షన్స్ అని హీరోయిన్ ప్రియాంక మోహన్ కితాబ్..
- అనుకోకుండా స్టేజి కూలడంతో తీవ్ర గాయాలకు గురైన ఝాన్సీ రెడ్డి, ప్రియాంక మోహన్‌ల పట్ల తమ బాధను వ్యక్తం చేసిన కాసం సెలక్షన్స్ నిర్వాహక యజమానులు

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)–అక్టోబర్ 03:

పట్టణ కేంద్రంలోని టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్‌లో ఏర్పాటు చేసిన కాసం సెలక్షన్స్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, సినీనటి ప్రియాంక మోహన్ హాజరై స్టేజి మీద మిగతా 2లో..






# ఫ్యామిలీ డిజిటల్ హెల్త్ కార్డును ప్రారంభించిన సీఎం

## కంటోన్మెంట్‌లో ప్రారంభించడం అదృష్టం: ఎమ్మెల్యే శ్రీగణేష్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్–అక్టోబర్ 3:

రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను సక్రమంగా, మరింత సమర్థవంతంగా అమలు చేయడానికే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. వన్ స్టేట్–వన్ కార్డు ఆలోచనతో చేపట్టిన ఈ బహుళ ప్రయోజన కార్డుల జారీ ప్రక్రియను ప్రజలంతా విని యోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పనకు సంబంధించిన సర్వే పత్రాలను సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజ కవర్గంలోని సిఖ్ విలేజ్ దోబీ ఘాట్‌లో ఏర్పాటు చేసిన మిగతా 2లో..



# సప్ రైజ్ స్టూడియో ప్రారంభం..




## ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, కాప్రా:

మీర్ పేట హౌసింగ్ బోర్డ్ కాలనీలో వార్డ్ ఆఫీస్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన సప్ రైజ్ స్టూడియోను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార రంగంలో రాణించాలని ఆయన అన్నారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి, జంపాల రెడ్డి, శంకర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మియాపూర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ రాంచందర్ గౌడ్ జన్మదిన వేడుకలు..

2లో..

# కాసం సెలక్షన్స్ షాపింగ్ మాల్ ప్రారంభం





(మొదటిపేజీ తరువాయి..)

అభివాదం చేస్తూ మాట్లాడుతున్న సమయంలో స్టేజి ఒక్కసారిగా కుప్పకూలడంతో ఝాన్సీ రెడ్డి ప్రి యాంక మోహన్‌లు కింద పడిపోవడంతో ఝాన్సీ రెడ్డి తీవ్ర గాయాలకు గురి కావడంతో ఆసుపత్రికి తరలిం చడంతో కాసం సెలక్షన్స్ షోరూం నిర్వాహ యజమా నులు ఇలా జరగడం తమ మనసును కలిచి వేసిందని, బాధను వ్యక్తం చేశారు. అనంతరం సినీ నటి ప్రియాం క మోహన్ జ్యోతి ప్రజ్వలన చేసి కాసం సెలక్షన్స్ షాపింగ్ మాల్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కాసం షాపింగ్ మాల్ నిర్వాహ కులు మాట్లాడుతూ తొర్రూరు పట్టణ ఉమ్మడి వరంగల్ జిల్లాలో వ్యాపార పరంగా దినదినాభివృద్ధి చెందుతున్న పట్టణంగా తొర్రూరు మారడంతో షాపింగ్ మాల్ ఏర్పా టు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకొని ప్రారంభం చేయడం జరిగిందని తెలిపారు. తమ ఆధ్వర్యంలో తెలంగాణ ఏపీ రాష్ట్రాలలో ముఖ్య పట్టణాలలో నాణ్య మైన మన్నికైన మెన్స్ వేర్, లేడీస్ వేర్ కిడ్స్ వేర్, తదితర వస్త్రాలు కావల సిన వారికి మంచి సరస మైన చౌక ధరలు గల వస్త్రాలు సామాన్య ప్రజల కు అందుబాటులో ఉండే ధరలలో అందిస్తున్నామని, ఆదరిస్తున్న అన్ని వర్గాల ప్రజల ఆదరణకు కృతజ్ఞ తలు తెలుపుతున్నామని అన్నారు. కార్యక్రమంలో సినీ హీరోయిన్ ప్రియాంక మోహన్ తో కాసం ప్యాషన్ అధినేతలు కాసం నమశ్శివాయ, మల్లికార్జున్, కేదారి,శివ, ప్రవీణ్, తొర్రూరు ప్రముఖ వ్యాపారస్తులు, అభిమానులు బంధువులు పాల్గొన్నారు.

**షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో అపశృతి..**

ఝాన్సీ రెడ్డి తీవ్ర గాయాల గురవడం పట్ల విస్మయం వ్యక్తం చేసిన అభిమానులు కాసం షాపింగ్ మాల్ ప్రారం భోత్సవ కార్యక్రమంలో ఒక్కసారిగా స్టేజి కూలి పోయి అపశృతి చోటు చేసుకోవడంతో ఝాన్సీ రెడ్డి తీవ్ర గాయాలకు గురవడం పట్ల అభిమా నులు తమ విస్మయాన్ని బాధను వ్యక్తం చేస్తూ ఝాన్సీరెడ్డి త్వరగా కోలుకొని జనజీవన స్రవంతిలోకి రావాలని ఆకాంక్షించారు.








# ఫ్యామిలీ డిజిటల్ హెల్త్ కార్డును ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛ నంగా ప్రారంభం చేశారు. ఈ సంద ర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రాధాన్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, రైతు బీమా, రైతు భరోసా, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు సంబం ధించిన వివరాలు 30శాఖలు 30రకాలుగా సమాచారం సేకరించడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. అలా కాకుండా అర్హులైన వారందరూ ఒకే కార్డు ద్వారా ఈ సేవలు పొంద డానికి వీలుగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అందజేస్తారు. ఇందుకోసం 3నుం చి 5వరకు పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించాం. ప్రతిపక్షాలు దీని పై ఎవైనా సూచనలు, సలహాలు ఉంటే ఇవ్వాలి. కుటుంబంలో సభ్యులు పెరిగినందున ప్రజలం తా కుటుంబ డిజిటల్ కార్డు కో సం వివరాలను నమోదు చేయిం చుకోవాలి. ఇందులో అవసరమైన మార్పుచేర్పులు ఎప్పుడైనా చేసుకోవచ్చు. ఒక్క క్లిక్ తో కుటుంబ సమగ్ర సమాచారం ఉండాలన్న ఆలోచనతో ఈ విధానం తీసుకొచ్చాం. ఒకసారి కార్డు పొందిన తర్వాత రేషన్ తో పాటు ఇతర ప్రభుత్వ సౌకర్యాలను ఎక్కడి నుంచైనా పొందడానికి వీలుంటుంది అని తెలిపారు. కంటోన్మెం టు శాసనసభ్యులు శ్రీ గణేష్ మాట్లాడుతూ... ఫ్యామిలీ డిజిటల్ హెల్త్ కార్డు మన కంటోన్మెంట్ నియోజక వర్గంలో ప్రారంభించడం మనందరి అదృష్టం అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు లేనిపోని అవార్కులు చివాకులు చేస్తున్నా రని వారిపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మి ర్జా రహ్మత్ బేగ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, స్థానిక కాంగ్రెస్ నేతలు జంపన్న ప్రతాప్, ముప్పిడి గోపాల్, సామ్సన్ రాజు, సంకి రవీందర్, నాగినేని సరిత, కాం గ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.











## ఘనంగా మియాపూర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ రాంచందర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**నేటి ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి:**

మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ తాండ్ర రాంచందర్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆయనతో కేక్ కట్ చేయించి శాలువాతో సత్కారం చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నే విజయ్ ముధి రాజ్, దోర్నాల రవి గౌడ్, శంకర్ గౌడ్, నవీన్ నేత, శ్రీనివాస్, హీరవర్ధన్ హాజరయ్యారు. అనంతరం మియాపూర్ యూత్ అసోసియేషన్ వారు, మియాపూర్ ఆలయకమిటి సభ్యులు దుర్గాదేవి నవరాత్రుల మండపంలో తాండ్ర రాంచందర్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేయించి వేద పండితుల చేత ఆశీర్వచనాలు అందించి అమ్మ వారి సన్నిధిలో శాలువాతో సత్కారం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పిడిఎస్యు అర్థ శతాబ్దోత్సవాలను జయప్రదం చేయాలి

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 3:**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే పిడిఎస్యు అర్ధశతాబ్ద ఉత్సవ సభను జయప్రదం చేయాలని పిడిఎస్యు పూర్వ విద్యార్థి సంఘం నాయకులు కల్వకొలను జనార్దన్ రాజు, సోమారపు ఐలయ్యలు కోరారు. గురువారం పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేటి సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్న పిడిఎస్యు అక్టోబర్ 12 తో 50 వసంతాలకు చేరుకుంటుందని అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే ఈ సభలో పిడిఎస్యు చేసిన ఉద్యమాలపై చర్చిస్తారని తెలిపారు. నేడు జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి సదస్సు నిర్వహించి, ఈనెల 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఎడిటోరియంలో భారీ సభ జరుగుతుందన్నారు. కావున పూర్వ, ప్రస్తుత పిడిఎస్యు విద్యార్థులు వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న, పి డి ఎస్ యు జిల్లా బాధ్యులు, డివిజన్ కార్యదర్శి గోడిశాల మనోజ్, పూర్వ నాయకులు ఆలకుంట్ల సాయిలు, మన్నూరు ఉమా, బందు నారాయణ తదితరులు పాల్గొన్నారు.